**ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం, విజయవాడ**

పత్రిక ప్రకటన తేది.10.08.2023

**వృద్ధురాలిని గాయపరిచి మెడలోని బంగారపు చైన్ లాక్కొని వెళ్ళిన నిందితురాలు అరెస్ట్.**

**సంఘటన జరిగిన కొద్ది గంటల లోనే నిందితురాలిని అరెస్ట్ చేసిన సి.సి.ఎస్.పోలీసులు.**

ఎస్.టి.ఆర్ జిల్లా నందు జరుగుతున్న దొంగతనాలు మరియు చైన్ స్నాచింగ్ లను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.,గారి ఆదేశాల మేరకు క్రైమ్ ఏ.డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, క్రైమ్ ఏ.సి.పి. స్రవంతి రాయ్ ల పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్చ్ రోడ్డు తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్న ఫిర్యాది ది.09.08.2024 తేదిన తెల్లవారు జామున వృద్ధురాలు అయిన తనతల్లిని ఇంటిలో ఒంటరిగా ఉంచి బయటకు వెళ్ళినట్లు, ఉదయం 06.30 గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని మహిళ వచ్చి వృద్ధురాలు అయిన తనతల్లి గొంతుపట్టుకుని నొక్కుతూ మెడలో ఉన్న బంగారపు చైన్ లాక్కొని వెళ్లిపోయినట్లు సదరు ఘటనపై విచారించి తగు చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై కృష్ణలంక పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్. వారికి అప్పగించడం జరిగింది.

సదరు ఘటనపై సి.సి.ఎస్.ఇన్స్పెక్టర్ ఎస్.వి.వి.లక్ష్మీనారాయణ, కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎం.వి.ఎస్.నాగరాజు మరియు వారి వారి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని నేరం జరిగిన విధానం, అక్కడ ఉన్న సాంకేతిక ఆధారాలను సేకరించి అనుమానితులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఒక మహిళ కదలికలు అనుమానంగా ఉండటంతో సదరు మహిళ కదలికలపై నిఘా ఏర్పాటు చేసి అదేరోజు సాయంత్రం పండిట్ నెహ్రూ బస్టాండ్ అవుట్ గేటు సమీపంలో అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళితే..... నిందితురాలు అయిన విజయవాడ పూర్ణానంద పేటకు చెందిన గుట్ల మానసవీణ @ మానస (38 సం.) అను మహిళ ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నట్లు, ఈ క్రమంలో తన జల్సాల కోసం వచ్చిన జీతం చాలక చుట్టుపక్కల వారి వద్దనుండి అప్పులు తీసుకున్నట్లు, ఈ క్రమంలో గత మూడు నెలలు క్రితం అక్కడ నుండి కృష్ణ లంక మెట్లబజార్ లోనికి మకాం మార్చినట్లు, ఆ క్రమంలోనే ది.09.08.2024 తేదిన తన ఖర్చుల కోసం ఏదైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకుని వెంటనే పక్క రోడ్డులో ఒక వృద్ధమహిళా ఒంటరిగా ఉంటుంది అని తెలుసుకుని వెంటనే అనుకున్నదే తడవుగా ఆ ఇంటి గోడ దూకి లోనికి వెళ్లి ఒంటరిగా ఉన్న వృద్ధురాలి గొంతుపట్టుకుని గోడకు కొట్టి మెడలో ఉన్న 15 గ్రాముల బంగారపు చైన్ లాక్కొని అక్కడ నుండి పారిపోయినది.

సంఘటన అనంతరం సాయంత్రం సమయంలో బంగారపు వస్తువును అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేయడానికి పండిట్ నెహ్రూ బస్టాండ్ అవుట్ గేటు సమీపంలో వచ్చిన సమయంలో పోలీస్ వారికి రాబడిన పక్క సమాచారం మేరకు అదుపులోనికి తీసుకుని విచారించి ఆమె వద్ద నుండి సుమారు ఒక లక్షా రూపాయల విలువైన 15 గ్రాముల బంగారపు చైన్ స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.